విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
గురువారం 14 ఆగస్టు 2025
8 పేజీలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి ఆనం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆగస్టు 15న తిరుపతి జిల్లా తారకరామా స్టేడియంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. వేడుకల రోజు ఉదయం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగస్టు 14న తాడేపల్లి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి, తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. ఆగస్టు 15న కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతి నుండి బయల్దేరి, రేణిగుంట విమానాశ్రయం నుండి గంగవరం చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు.

కాలుష్య కారకాలైన

క్వారీలను సీజ్ చేయాలి

- అక్రమ మైనింగ్ కాలుష్యంతో దళితులు ఆరోగ్యాలు కోల్పోతున్నారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పీ.హరినాద్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పివిపురం పంచాయతీ సమర్ధ కండ్రిగలో అక్రమ మైనింగ్‌ల వల్ల దళిత గిరిజనుల భూములు కోల్పోయి దేవాలయ భూములు కోల్పోయి స్మశానాలు కోల్పోతూ అక్కడ ఉన్న కాలనీ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే క్వారీల మైనింగ్ ఆపుదల చేయాలని దళితుల ఆరోగ్యాలు కాపాడాలని భూములను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పీ.హరినాద్ రెడ్డి డిమాండ్ చేశారు. క్వారీ ల మైనింగ్ ప్రాంతాన్ని ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి కార్యవర్గ సభ్యులు చిన్ని రాజ్ మరియు సిపిఐ సిపిఎం నాయకుల తో కలిసి పర్యటించడం జరిగింది. పర్యటించిన తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇక్కడ దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కూలీలుగా మారుస్తున్నారని వారి ఆరోగ్యాలు అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉందని ప్రాణాలు కోల్పోయిన తర్వాత దహన క్రియలు చేయాలన్నా స్మశాన వాటికలు సైతం ఆక్రమణలకు గురి అవుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఇక్కడున్న దళితులు సిపిఐ ఆధ్వర్యంలో అనేకసార్లు మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించినా సచివాలయ సిబ్బంది కానీ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో గాని ఆర్డీవోని కలిసినా ఫలితం లేకుండా పోయిందని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంతాన్ని పరిశీలించి అక్రమంగా మైనింగ్ చేస్తున్న క్వారీలను సీజ్ చేయాలని దళితులకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని, వారి భూములు వ్యవసాయానికి అనుకూలంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతాయని

-2లో

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు గాంధీ విగ్రహం కూడలి నుండి ఆజాదీకా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర, దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవాలని సూచించారని. ఈ వేడుకల్లో జెండా పట్టుకుని తిరగడమే కాకుండా దేశభక్తిని చాటాలని, మన పరిసరాలను, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈరోజు ఆజాదీకా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టాలని నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సమాజంలో డ్రగ్స్ వాడకం పెరిగిందని, సమాజానికి ప్రమాదకరంగా మారింద న్నారు. యువత మేలుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరేలా ప్రజలు బాధ్యతగా నడుచుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. చిత్తూరు నియోజకవర్గాన్ని డ్రగ్ ఫ్రీ చిత్తూరుగా మార్చడానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, అడిషనల్ ఎస్ పి రాజశేఖర్, డిఈఓ వరలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు కొత్త వేదిక

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈసారి తారక రామారావు స్టేడియంలో జరుగనున్నాయి. అధిక వర్షపాతం కారణంగా, యథావిధిగా పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో జరగాల్సిన వేడుకలను వేదిక మార్చినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ప్రకటించారు. ప్రజలంతా ఈ మార్పును గమనించి, ఆగస్టు 15 ఉదయం జరిగే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని, జాతీయ పండుగకు ఘనత చేకూర్చాలని ఆయన ప్రకటనలో కోరారు.

డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తిరుమల మృతికి సిపిఐ సంతాపం

విశాలాంధ్ర-తిరుపతి: దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ సభ్యులు తిరుమల (35) సోమవారం రాత్రి ఆకస్మాత్తుగా తిరుమల స్వగ్రామమైన శ్రీకాళహస్తి మండలం వేలవేడు గ్రామంలో మరణించడంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య జనమాల గురవయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య తదితరులు తిరుమల మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అతి చిన్న వయసులో అంబేద్కర్ భావజాలంతో ఉన్న తిరుమల సిపిఐ పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితుడై దళిత హక్కుల పోరాట సమితి సంఘంలో చేరి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎదిగారు. తిరుమల తిరుపతి లో ఒక ప్రైవేటు అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా ఉంటూ తన ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ ఉన్నత ఆలోచనలతో సమాజంలో గౌరవంగా బతకాలన్న కాంక్షతో జీవిస్తూ ఉండేవాడని అలాంటి ఉన్నత ఆలోచనలు కలిగిన తిరుమల మృతి చెందడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి అన్నారు .తిరుమల మృతి దళిత కుల పోరాట సమితికి తీరని లోటని వారు ఆయన మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు తిరుమల తల్లిదండ్రులను మరియు ఆయన భార్య సుజాతను పరామర్శించి ఓదార్చారు. ముందుగా ఆయన మృతదేహంపై సిపిఐ సుత్తి కొడవలి ఉన్న ఎర్ర జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు.

సీజ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి నియోజకవర్గం కార్యదర్శి ఏ చిన్ని రాజు సిపిఎం జిల్లా సెక్రటేట్ మెంబరు జనార్ధన్ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి శ్రీనివాసులు రమేష్ యువజన విద్యార్థి సంఘం చంద్ర మురళి నాగార్జున గిరిజన సమైక్య నాయకులు సుధాకర్ శీను ధనుంజయులు ఓబుల్ రాజు కండ్రిగ దళిత సంఘం నాయకులు నరేష్ జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది దశాబ్దాల పొలాలదారి మూసివేశారు

విశాలాంధ్ర - వి. కోట : ఎనిమిది దశాబ్దాల నుండి పొలాలకు వెళుతున్న దారిని ఒక వ్యక్తి మూసివేశారని న్యాయం చేయాలని మండల పరిధిలోని బోయచిన్నాగన పల్లి పంచాయతీ కడతనాయనిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయాన్ని స్థానిక ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు కె. యువరాజ్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీంతో ఆయన సమస్య ఉన్న చోటు వెళ్లి రైతులతో మాట్లాడారు దాదాపు 80 ఏళ్ల నుండి తమ పొలాలకు రైతులు వెళ్లి వస్తున్నారని ఈ దారిని ఓ వ్యక్తి మూసివేయడంతో ఆ దారికి అటు వైపు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య ను పరిష్కరించాలని స్థానిక తహశీల్దారు కు సమస్య ను వివరించారు. దీంతో సర్వేయర్ పంపించి దారి సమస్య ను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే న్యాయం కోసంకలెక్టర్ ను ఆశ్రయిద్దామని ఎంపీపీ రైతులతో అన్నారు.

యువతకు మరింతగా చేరువయ్యేలా అన్నమయ్య కీర్తనలు

- టిటిడి ఈవో జె. శ్యామలరావు

విశాలాంధ్ర-తిరుపతి: పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య కీర్తనలను యువతకు మరింతగా చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యనిర్వాహణాధికారి ఛాంబర్ లో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, అన్నమయ్య కీర్తనలపై ప్రాంతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. తద్వారా అన్నమయ్య కీర్తనలను మరింతగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లవచ్చని తెలిపారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తిస్తూ వాగ్గేయ కారుడు అన్నమయ్య 14, 973 కీర్తనలను ఆలపించారని, ఇందులో 4,850 కీర్తనలను ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ రికార్డు చేసి 4,540 కీర్తనలను మాత్రమే అప్ లోడ్ చేశారని, మిగిలిన కీర్తనలను కూడా సకాలంలో రికార్డ్ చేసి భక్త ప్రపంచానికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య కీర్తనలను మరింతగా యువతకు అందించి, ప్రాచుర్యంలోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్ కు తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టిటిడి నిబంధనల మేరకు నవతరం గాయకులతో అన్నమయ్య కీర్తనలను రికార్డ్ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. కాలానుగుణంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిజిటల్ వ్యవస్థ ద్వారా అన్నమయ్య కీర్తనలను నవతరానికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి కె. రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. సి.లత, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు.

శపించడంలో జగన్ రెడ్డి దిట్ట

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శపించడంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిట్ట అన్ని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పులివెందుల నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగ వ్యవస్థలను సామ,దాన దండోపాయాలతో లొంగదీసుకుని నియంతృత్వాన్ని ప్రదర్శించిన ప్రస్తుతం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లోజగన్‌రెడ్డి ఓటమి తప్పదని గ్రహించాడన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును కనీసం మర్యాద లేకుండా వ్యక్తిగతం దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో తండ్రి పేరు ఎవరో కూడా తెలియని వారిచేత దొంగ ఓట్లు వేయించిన చరిత్ర జగన్‌రెడ్డి బృందానిదే అన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో టీడీపీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు దశరథాచారి, గాలి చలపతినాయుడు. వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, భీమాల భాస్కర్, మణి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సహకారంతో కొత్త ట్రాన్స్ఫారం బిగింపు

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరిలోని 14వ వార్డులో బొగ్గులమిట్ట నందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ 4 రోజులనుండి పనిచేయకపోవడంతో బొగ్గులమిట్ట యందు నీటి సరఫర, నిలిచి పోవడం వలన బొగ్గులమిట్ట ప్రజలు ఇబ్బందులు పడుతుండటం చూసి , 14వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి గారికి సమస్యను చెప్పగా అయన వెంటనే సంబంధిత శాఖ వారికీ తెలుపగా, విద్యుత్ శాఖ డి.ఈ.ఈ ముని రవి చంద్ర, ఎ.ఈ . అశోక్ రెడ్డి త్వరితగతిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినారు.న నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పెట్టడం జరిగినది మున్సిపాలిటీ ఎ.ఈ అశోక్ విద్యుత్ శాఖ వారికి సహకరించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య , శ్రీహరికోట నారాయణ, కట్టాబత్తిన శీనయ్య వై.సి.పి నాయకులూ పాల్గొన్నారు. 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, విద్యుత్ శాఖ డి.ఈ.ఈ ముని రవి చంద్రలాంటి అధికారులు ఉండటంవలన పేద ప్రజల సమస్యలు వెంటనే తీరుతున్నాయి.

వలసపల్లె నవోదయ ప్రవేశాల గడువు పొడిగింపు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలోని వలసపల్లెలో గల పియం. శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించే ఎంపిక పరీక్ష కోసం ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ గడువు 2025 ఆగస్టు 27 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గీత ప్రకటన తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు https://cbseitms.rcil.gov.in/nvs వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

చిత్తూరులో ఘనంగా మరుద సోదరుల విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - చిత్తూరు: స్వాతంత్ర సమరంలో మరుద సోదరుల త్యాగాలు ఎనలేనివని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరు నగరంలోని గంగినేని చెరువు వద్ద మరుద పాండ్య సోదరుల విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదలియార్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ సురేష్ మరుద సోదరుల త్యాగాలను గుర్తించి వారి విగ్రహాలను చిత్తూరులో ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. బ్రిటిష్ పాలకుల ను ఎదిరించి దేశం కోసం మరుద సోదరులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారిని నేటి తరం గుర్తుంచు కోవాలన్నారు. బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ మరుద సోదరుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. నేటి తరానికి మరుద సోదరుల త్యాగాలను తెలపాలని ఉద్దేశంతోనే ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, నగర మేయర్ అముద, మొదలియార్ కార్పొరేషన్ అధ్యక్షులు త్యాగరాజన్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన నాయకులు షణ్ముగం అరుణాచలం సెందిల్, మురళి, వర్ధుర్ సెల్వం, భాస్కర్, అప్పు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి సం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ సం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రిసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు. ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLCONTRP000005011468 1. ఎస్.పార్థసారథి 2. ఎస్. రాణి	12-మే 2025	07-మే -2025 నాటికి రూ.7,21,640.56/-	08-ఆగస్టు -2025

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: చిత్తూరు జిల్లా, కె.నరగరామ్ ఎస్ఆర్ఓ, పాలసముద్రం మండలం, పాలసముద్రం గ్రామ పంచాయతీ, కృష్ణ జమలాపురం గ్రామం, సర్వే నం.32/2, నందు 1200 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం తో పాటు 133.3 చదరపు గజాల విస్తీర్ణపు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: బి.శాంతి ఇల్లు, పడమర: జి.పురుషోత్తం ఖాళీ స్థలం, ఉత్తరం: ఎన్.రాణి ఖాళీ స్థలం, దక్షిణం: సి.సి రోడ్డు.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 14 ఆగస్టు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, స్రేవి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీ మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు పరపతి సౌకర్యాలు నిరర్ధక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి. అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ సం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
షేక్ అబ్దుల్ అలీ (రుణగ్రహీత), షేక్ నౌషద్ బేగం (సహ రుణగ్రహీత) LP0000000198442	23-ఏప్రిల్-25/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 14-ఏప్రిల్-25నాటికి రూ.1558456/-	"ఆంధ్రప్రదేశ్-517214 అన్నమయ్య జిల్లా, పీలేరు ఉప జిల్లా, పీలేరు మండలం, పీలేరు గ్రామం, గ్రామ పంచాయతీ, వార్డ్ నం.3, యర్రం రెడ్డి గట్టు నివాసిత ప్రాంతం, హౌస్ డోర్ నం. 8-527 దగ్గర, సర్వే నం.277, డాక్యుమెంట్ నం.6915/2004 కిందడ వ్యాపించియున్న ఆస్తి. తూర్పు-పడమర: 19 అ॥లు లేదా 5.795 మీటర్లు: ఉత్తరం-దక్షిణం: 36 అ॥లు లేదా 10.980 మీటర్లు; మొత్తంగా 76 చదరపు గజాల స్థలం. తూర్పు-పడమర: -18 అ॥లు లేదా 5.490 మీటర్లు; ఉత్తరం-దక్షిణం 10 అ॥లు లేదా 3.050 మీటర్లు: మొత్తం గా 20 చదరపు గజాల కొలత స్థలం. మొత్తం రెండు అంశాలు కలిపి 96 చదరపు గజాల స్థలం. హద్దులు: ఉత్తరం: షంషాద్ ఇల్లు, దక్షిణం: 12 అ॥ల వెడల్పు సి.సి. రోడ్డు, తూర్పు: గులాబ్ ఇల్లు, పడమర: అనసూయమ్మ ఇల్లు.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేయండని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 14.08.2025
ప్రదేశము: తిరుపతి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

పార్టీలకతీతంగా చంద్రగిరి మండలం అభివృద్ధి

ఎంఎల్ఏ పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలాన్ని పార్టీలు కటకంగా అభివృద్ధి చేస్తామని చంద్రగిరి శాసనసభ్యులు పులి వర్తి నాని తెలిపారు. చంద్రగిరి మండలం ఐతేపల్లి, కొటాల గ్రామ సచివాలయాల్లో బుధవారం ఎంఎల్ఏ నాని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టారు. ఆయా సచివాలయాల వద్ద ఎమ్మెల్యేకి మహిళలు కర్పూర హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరపాలనలో చంద్రగిరి మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఐతేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 40 పనులకు 8కోట్ల 52లక్షల 80 వేల రూపాయలతో అభివృద్ధి పనులుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఐతేపల్లి - రంగంపేట రహదారి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐతేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో మహిళలకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 36 మంది మహిళలు 45 రోజుల పాటు ఉచిత టైలరింగ్ శిక్షణ పొందారని శిక్షణ పొందిన వారికి త్వరలోనే కుట్టు మెషిన్ తో పాటు నైపుణ్య సర్టిఫికెట్ ప్రధానం చేస్తామన్నారు. అలాగే ఐతేపల్లి, కొటాల సచివాలయం పరిధిలో తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ఐతేపల్లి సచివాలయం పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు కొరకు 180 అర్జీలు స్వీకరించినట్టు తెలిపారు. ఐతేపల్లి, కొటాల సచివాలయంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని సమస్యలను త్వరలనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్న అధ్యాపకులు భోజన విరామ సమయంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన ప్రదర్శన చేశారు. అధ్యాపకుల బదిలీలు వెంటనే చేపట్టాలని... అధ్యాపకులకు రీడెసిగ్నేషన్ ఇవ్వాలని... ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వంలో విలీనం చేసిన జీవో నెంబర్ 42ని తక్షణమే రద్దు చేయాలని... ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం మంజూరు చేయాలని... సీఏఎస్ నోటిఫికేషన్ తక్షణమే ఇవ్వాలని డిమాండు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ కు వినతి పత్రం అందించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేసి దేశ భక్తి చాటు కోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ ఏ. నరసింహారావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దేశభక్తితో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ మాలతి గాబ్రియల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగమిట్ట వద్ద అమ్మవారికి భక్తులు అంబల్లు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని గంగమిట్ట వద్ద భక్తులు అమ్మవారికి అంబల్లు పోసి పూజలు నిర్వహించారు.ఆడినెల పురస్కరించుకొని మూడు బుధవారాలు పాటు అమ్మవారికి అంబల్లు పోసి పూజలు చేయడం సాంప్రదాయ సిద్ధంగా వస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని గంగమిట్ట వద్ద వందలాది మంది భక్తులు అమ్మవారికి అంబల్లు పోసి పూజలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సదవాలమ్మ ఆలయం వద్ద భక్తులు పొంగళ్ళు వండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆడినెల సందర్భంగా నిర్వాహకులు అడ్వకేట్ గోపీనాథ్, సోమయ్య శెట్టి, ప్రసాద్, కోదండ రెడ్డి పర్యవేక్షణలో బుధవారం రాత్రి శుభ కలశం పట్టణంలోని పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని తడ గ్రామంలో బుధవారం పోలేరమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తు న్నారు. బుధ, గురువారా లలో నిర్వహించే ఈ జాతర సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అంబల్లను తలపై ఉంచుకొని ఊరేగింపుగా గంగమ్మ మిట్టకు చేరుకుని నైవేద్యం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం మేళతాళాలతో కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో, బాణాసంచా కాల్పుతూ ఊరేగింపుగా బోడి లింగాలపాడు వద్దగల చల్లాతమ్మ ఆలయం వరకు చేరుకుని వేటపొంగళ్ళు పెట్టి అమ్మ నికి నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళు నైవేద్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. బుధవారం రాత్రి గంగమ్మ మిట్ట నుండి పోలేరమ్మ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించనున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి దాతల సహాయం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి అమెరికాలో ఉంటున్న దాతలు ఏ.నరేంద్రనాథ్ రెడ్డి, హైమావతి దంపతులు ఒక స్ట్రెచర్, రెండు వీల్ చైర్లను విరాళంగా పంపించారు. ఈ సామాగ్రిని వారి తరపున జనార్దన్ రెడ్డి, విశాలాక్షి దంపతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఇతర వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, దాతలు చూపిన ఔదార్యం ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి సహాయ సహకా రాలు ఆసుపత్రికి ఎంతో అవసరమని భవిష్యత్తులో కూడా దాతలు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ కవిత, డాక్టర్ కీర్తి, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ జీనత్, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ సుష్మా, డాక్టర్ హేమంత్, హెడ్ సిస్టర్ కళావతి, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కురగొండ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ అంకయ్య

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని కురగొండ సొసైటీ చైర్మన్ గా సొసైటీ కార్యాలయంలో డా. దారా అంకయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు రవీంద్ర రాజు సొసైటీ డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ అంకయ్య మాట్లాడుతూ నాకు రైతులన్న, వ్యవసాయ మన్న నాకెంతో ఇష్టమని వీరికి సేవ చేయడం నా అదృష్టమన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తూ వారికి అందుబాటులో ఉంటామన్నారు. నాకు సొసైటీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రావడం, అందుకు సహరించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రవీంద్ర రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకముతో కూటమి ప్రభుత్వం డైరెక్టర్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతులకు సంబంధించి బాధ్యతలను నెరవేరుస్తామన్నారు. సీఈవో ఏకాంబరం రవీంద్రయ్య ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 గురించి సదస్సు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది కృష్ణయ్య, పలువురు కూటమి నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు శేషయ్య, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు బ్యాగుల పంపిణీ

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని పులికల్లు పంచాయతీ మనియానంపల్లి గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు పంచాయతీ గొడుగుమానపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ షణ్ముఖ వర్ధ ఢిల్లీలో ఉన్నటువంటి. రాష్ట్రీయ సాక్షరతా మిషన్ భారత ప్రభుత్వం చేత నియమించబడిన చేనేత సంస్థ ద్వారా ఈ బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ ఉత్సాహంతో పంచాయతీల ఉన్నటువంటి అన్ని స్కూళ్లకు బ్యాగులు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు ఇలాంటి దాతలు ఉంటే స్కూల్లో ఎంతో అభివృద్ధి చెందుతాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు చాలా బాలాజీ స్థానిక నాయకుడు నరేష్ నాయుడు. పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ ఆయా మొదలగు వారు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగలో చోరీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని బజారు వీధిలో మూడు షాపులలో దుండగులు చోరీకి పాల్పడిన సంఘటనపై పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేసిన యజమానులు, బాధితులు కథనం మేరకు కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపు, మిఠాయి దుకాణంలో సుమారు 50 వేల రూపాయలు నగదు చోరీ చేశాడు. స్వీట్ స్టాల్‌లోని సీసీ కెమెరా దృశ్యాల ద్వారా దొంగను గుర్తించి పోలీస్ స్టేషన్ సమాచారం అందించారు. ఎస్సై విశ్వనాధ్ నాయుడు సీసీ కెమెరా ఆధారంగా దొంగను అరెస్టు చేసి స్టేషన్లో ఉంచారు. చోరీకి గురైన నగదును రికవరీ చేస్తామని ఎస్సై తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతల పట్టు మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజ కవర్గ స్థాయి మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు జరుగు తుందని మండల ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియపరుస్తూ ఈ సమావేశానికి పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళి మోహన్ హాజరవుతారని ఆయన తెలిపారు. అందులో గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం నందు చేపట్టిన పనులు పంచాయతీ రాజ్ వెలుగు గృహ నిర్మాణ శాఖ పశువైద్య శాఖ చేపట్టిన పనులకు సంబంధించి నిధులు విడుదలపై గురించి నియోజకవర్గ స్థాయిలో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అందరూ ప్రజాప్రతినిలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులైన ఐరాల మండలం తవణంపల్లి బంగారుపాలెం మండలాలకు సంబంధించిన వివిధ శాఖలో అధికారులు తప్పక పాల్గొన వలసిందిగా ఆయన కోరారు.

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం..

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

- నాయుడుపేటలో రైతు సంబర సభ..

విశాలాంధ్ర-నాయుడుపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రైతులకు రాకూడదని, శ్రమతో వారి వారి పంట పొలాల్లో రక్తంతో పంట పొలాలను పండిస్తూ అన్నదాతకు అండగా నిలిచి, రైతన్న కష్టంలో కొంచెం అయినా కష్టాన్ని పంచుకోవాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టారని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు..బుధవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు వినాయక స్వామి గుడి దగ్గర నుంచి పట్టణ పురవీధుల్లో డాక్టర్ బి.ఆర్ సర్కిల్ మీదుగా శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు ద్వారా ఏఎంసీ భవనం వరకు ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ వేడుకల ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై స్వయంగా ట్రాక్టర్ ఎమ్మెల్యే విజయ శ్రీ నడిపి రైతులని ఉత్సాహపరిచారు. అనంతరం ఏఎంసీ భవనం వద్ద అన్నదాతకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం రైతు సంబర సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్-సూపర్ హిట్ పథకాల్లో భాగంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ రైతుల్లో ఆనందాన్ని చూశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 షేక్ రఫీ, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకు తోట రమేష్, జిల్లా అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీరాంప్రసాద్, టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేల్లకూరు సంచి కృష్ణయ్య, సీనియర్ నాయకులు పసల గంగా ప్రసాద్, అవధానం సుధీర్, పరసరాజ, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం లోని శ్రీలక్ష్మీనరసింహా ప్రైవేటు పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ధర్మాని రక్షించడానికి, దుష్టశక్తులను అంతరించడానికి శ్రీకృష్ణుడు జన్మించాడని తెలిపారు. ప్రతి ఏడాది పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేపట్టిన కోలాటం, ఉట్టికొట్టడం వేడుకలు చూపరులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పురుషోత్తం దిలీప్ కుమార్ ధనంజయరెడ్డి, ఉపాధ్యాయులు హేమలత, సౌమ్య, హంస, వెంకటాద్రి, మమత, కాంచన, తేజోమయి, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

పిల్లలతో చెత్త వేరు చేసే వినూత్న కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త – పొడి చెత్త వేరు చేసే ప్రక్రియను మరింత ఫలప్రదంగా అమలు చేసేందుకు, ఎంపీడీవో కె.రామచంద్ర ఆధ్వర్యంలో బుధవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లల ద్వారా చెత్త నిర్వహణపై చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో "చెత్త ఇవ్వండి బహుమతి తీసుకెళ్లండి" అనే ప్రత్యేక కాన్సెప్ట్‌ను ప్రారంభించారు.ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో పిల్లల పాత్ర ఎంతో ముఖ్యమైంది. చిన్నప్పటి నుంచే అలవాట్లు మార్చుకుంటే భవిష్యత్తులో మన గ్రామాలు శుభ్రంగా ఉంటాయి.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా అలవాటు చేసుకుంటారు. అలాగే పెద్దలకు కూడా ఈ విషయం చెబుతూ చైతన్యం తీసుకొస్తారు అని అన్నారు. ఈ కాన్సెప్ట్ ప్రకారం చాక్లెట్ కవర్లు, బిస్కెట్ ప్యాకెట్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీన్ అంబాసిడర్ వద్ద అందించాలి.అందించిన చెత్తకు ప్రతిగా పిల్లలకు చాక్లెట్లు లేదా చిన్న బహుమతులు అందజేస్తారు. బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పిల్లలు తమ ఇళ్లలో, పాఠశాలల్లో, వీధుల్లో సేకరించిన చెత్తను అందించి, బహుమతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దయాసాగర్, సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్ సునీల్, పంచాయతీ కార్యదర్శి, గ్రీన్ అంబాసిడర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించు కొని గోకులకృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీ రింగ్ ఎన్.ఎస్.ఎస్. బృందం గూడూరు ఏరియా హాస్పిటల్ మరియు ఏపీ వైద్య విధాన పరిషత్ బ్లడ్ సెంటర్ సహకారంతో కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిం చింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది స్వచ్ఛందంగా 60 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కాలేజీ కార్యదర్శి హైకోర్టులో సర్వీస్ మేటర్స్‌లో నిపుణులైన సీనియర్ అడ్వకేట్ శ్రీ శ్రీనివాస బాబా ఈ కార్యక్ర మానికి హాజరై, విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. రక్తదాన ప్రాముఖ్య తను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థి స్వచ్ఛంద సేవకులను మెచ్చుకున్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పుత్తూరు: గంజాయి, కొకైన్, హెరాయిన్, బ్రౌన్ షుగర్, తంబాకు మొదలైన మాదకద్రవ్యాలను వాడడం వల్ల శరీరము, మెదడు పాడవుతా యని డా. బి.చంద్రమౌళి అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై రాయలసీమ సేవా సమితి(రాస్) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ స్నేహితుల ఒత్తిడి వలన, సినిమాలు మీడియా మొదలైనటువంటి ప్రభావాల వల్ల యువత మాదకద్రవ్యాల వ్యసనానికి బానిసవుతోందని దీనివల్ల అనేక రకాల శారీరక, మానసిక జబ్బులకు లోను అవుతారని తెలిపారు. అంతేకాకుండా సమాజంలో నేరాలు పెరగడంతో పాటు కుటుంబం పతనమవుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కాబట్టి మాదకద్రవ్యాల విషయంలో తల్లిదండ్రులు పెద్దలు జాగ్రత్తగా యువత పైన దృష్టి పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సేవా సమితి ప్రతినిధులు కౌన్సిలర్ నాగరాజు, ఎం.దాము మాట్లాడుతూ రాస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల డి అడిక్షన్ సెంటర్ పాపానాయుడు పేటలో ఉందని, ఎవరైనా యువకులు మాదకద్రవ్యాల వ్యసనానికి బానిసలు అయితే తిరుపతిలోని రాస్ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, డాక్టర్ సుజన, డాక్టర్ ఆర్.బి వాణిశ్రీ, డాక్టర్ వి వాసవి, డాక్టర్ గాయత్రి పద్మావతి, డాక్టర్ గంగయ్య, సావిత్రి తదితర అధ్యాపకులు, అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాసులు బాబురావు, రాస్ ప్రతినిధులు నాగరాజు, దాము మొదలైన వారు పాల్గొన్నారు.

19 నుంచి శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: టీటీడీ అనుబంధంగా ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికులు వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలిక ఇలాంటి దోషాలు జరుగుతుంటాయి. అందు వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ భక్తి శ్రద్ధలతో పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఇందులో భాగంగా 19వ తేదీ ఉదయం ఆచార్య ఋత్విక్వరణం, సాయంత్రం మృత్సంగ్రహణం, సేనాధిపతి తిరువీధి ఉత్సవంతో పవిత్రోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేదీ ఉదయం మూలవర్లకు తిరుమంజనం, మధ్యాహ్నం ఉభయ దేవేరులైన రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తులకు వేద పండితులు వేద మంత్రాల నడుమ పవిత్రాల సమర్పణ నిర్వహించి, సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు స్వామివారు. గ్రామ వీధుల్లో తిరుచివాహనంపై విహరించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామివారికి కర్పూర హారతులు పట్టి మొక్కులు చెల్లించుకుని స్వామి వారి కృపా కటాక్షాన్ని పొందాలని సూచించారు.

ఈఎస్ఐ సేవలను కార్మికులు ఉపయోగించుకోవాలి

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.శ్యాంబాబు

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక ఆర్.సి.రోడ్‌లోని కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం.శ్యాంబాబు ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి సమీపంలోని సిఎంఆర్ ఎకో అల్యూమినియం కంపెనీ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కంపెనీ లో పనిచేసే సిబ్బంది,కార్మికులకు ఈ. ఎస్. ఐ ఆసుపత్రి డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు మాట్లాడుతూ కార్మికులు, ఈఎస్ఐ లబ్ధిదారులకు ఈఎస్ఐ సంస్థ అందిస్తున్న వైద్య, ఇతర ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఎ.వి.ఎస్. ప్రసాద్, ఇతర డాక్టర్స్ ఎం.ఉపేంద్ర కుమార్, జి.స్వర్ణ, వి.గాయత్రి, హెడ్ నర్స్ ఆర్.నాగ మద్దమ్మ, వైద్య సిబ్బంది పి.హేమలత, పద్మజ, విజయన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కే.ఆర్ డిగ్రీ కళాశాలలో జెండా గేయం ఆవిష్కరణ

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో హర్ ఘర్ తిరంగా అభి యాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను మొద టగా రూపొందించిన స్వర్గీయ పింగళి వెంకయ్య ను స్మరించుకుంటూ తెలుగులో వ్రాయబడిన జెండా గేయాన్ని ఆవిష్కరించడం జరిగింది. అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బద్రి. పీర్ కుమార్ ఇటీవల ఈ గేయాన్ని రాశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం మన కళాశాల తరపున విభిన్నంగా జరపడం చాలా ఆనందంగా ఉందని, పీర్ కుమార్ గేయరచన అద్భుతంగా ఉందని, ఇది మూడు రంగుల ప్రాముఖ్యతని, దేశభక్తిని ప్రతిబింబిస్తుందని, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ పింగళి వెంకయ్య మనసులో మెదిలిన పతాకము వాస్తవ రూపం దాల్చిందని ఆయన చేసిన కృషిని, డాక్టర్ పీర్ కుమార్ రాసిన గేయాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ శ్రీమతి మైమూన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. నారాయణ రాజు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పీర్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శైలజ, డాక్టర్ గోవిందు సురేంద్ర, భీమవరపు లక్ష్మి, డాక్టర్ కోటేశ్వరరావు, శ్రీధర శర్మ, కిరణ్మయి, డాక్టర్ ఝాన్సీ వాణి, కృపా కరుణ వాణి, రవి రాజు, గౌతమ్, శ్రీనివాసులు, సుందరమ్మ, గోపాల్, జనార్ధన్, శైలజ, స్వరూప్, శంకర్, శ్రీలత, భాష, వినయ్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మారకద్రవ్యాల వాడకంతో అనర్థాలు

- చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నాగమణి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మారకద్రవ్యాల వాడకం మానవ జీవితం అనర్థాలకు దారి తీస్తుందని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అంతర్జాతీయ మారక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాసా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు, విద్య యొక్క ఆవశ్యకత, చైల్డ్ వెల్ఫేర్ హెల్ప్ లైన్ 1098 సేవలు గురించి అవగాహన కల్పించారు. మారకద్రవ్యాల వాడకం కు వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వసంత కుమార్, చైల్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధారాణి, ఐసిడిఎస్ సూపర్వైసర్ శకుంతల, అంగన్వాడీ కార్యకర్త జయసుధ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతిలో వాహన తనిఖీలు

- పర్మిట్ టాక్స్ ఎగ్గొట్టిన రెండు బస్సులు స్వాధీనం
- 6 లక్షల జరిమానా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో బుధవారం నగరంలోని ప్రధాన రహదారులపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించబడ్డాయి. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో పలు వాహనాలను తనిఖీ చేసి పత్రాలు, పర్మిట్లు పరిశీలించారు. ఈ క్రమంలో హైదరాబాద్ - తిరుపతి, బెంగళూరు - తిరుపతి మార్గాల్లో నడుస్తున్న రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఆల్ ఇండియా పర్మిట్ టాక్స్ చెల్లించకపోవడంతో అధికారులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. రెండు వాహనాలపై 6 లక్షల జరిమానా విధించారు. తనిఖీల్లో మోటార్ వాహన తనిఖీ అధికారి శ్రీనివాసరావు, అతికానాజ్ తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ కాంతులతో మెరిసిన కలెక్టరేట్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం దేశభక్తి జ్వాలలతో దివ్య కాంతులు విరజిమ్మింది. త్రివర్ణ పతాక గౌరవాన్ని ప్రతిబింబించే కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల విద్యుత్ కాంతులు రాత్రి వేళల్లో భవనాన్ని మంత్ర ముగ్ధంగా అలంకరించాయి. కార్యాలయ ఆవరణలో వినిపించిన దేశభక్తి గీతాలు, త్రివర్ణ కాంతుల వెలుగులు కలగలిపి ప్రజల్లో దేశప్రేమ ఉప్పొంగేలా చేశాయి. అధికారుల ప్రకారం, ఈ ప్రత్యేక అలంకరణ కేవలం అందం కోసం మాత్రమే కాదు.. స్వాతంత్ర్య భావనను, జాతీయ పతాకానికి గౌరవాన్ని, యువతలో దేశభక్తి చైతన్యాన్ని మరింత బలపరచడమే ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. తిరుపతి నగరమంతా స్వాతంత్ర్య వేడుకల సన్నాహక హోరాహోరీలో ఉండగా, కలెక్టర్ కార్యాలయం త్రివర్ణ కాంతుల నడుమ మెరిసిపోవడం నగర వాతావరణానికి పండుగ శోభను జోడించింది.

సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలి: జడ్పీ సీఈవో

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలాన్ని జడ్పీ సీఈవో వి రవికుమార్ నాయుడు సందర్శించారు. ప్రభుత్వం ద్వారా చేపడుతున్న సర్వేలను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. మండలంలోని లక్కనపల్లి సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని తెలియజేశారు. అనంతరం సచివాలయంలోని రికార్డులు పరిశీలించారు. లక్కనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదిలోనికి వెళ్లి విద్యార్థుల నుంచి మధ్యాహ్న భోజనం,పాఠ్యాంశాల బోధన తదితర విషయాలపై ఆరా తీశారు. పాఠశాలలో సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలపై సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి కే ఆనందబాబు డిప్యూటీ ఎంపీడీవో కే నాగార్జున రెడ్డి వైద్యాధికారిని శాలిని పాఠశాల హెచ్ఎం కవిత పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలకు బెంచీలు, స్కూల్ డైరీ, వాటర్ ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-చంద్రగిరి: స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు బెంచీలు, స్కూల్ డైరీ, వాటర్ ప్లాంట్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొటాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన మండల విద్యాశాఖ అధికారి, కొటాల జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు. కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు సుమారు 3లక్షల రూపాయలు విలువు గల 30 బెంచీలు వితరణ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ .ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కొటాల జిల్లా పరిషత్ పాఠశాల స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలకు బెంచీలు, వాటర్ ప్లాంట్ వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చి విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక అందించాలన్న గొప్ప సంకల్పంతో ఎన్నో మార్పులు తెచ్చారన్నారు. గత వైసిపి పాలనలో విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన పాలకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చన తరువాత ఉపాధ్యాయ బదిలీల విషయంలో పార్టీలకు అతీతంగా బదిలీలు చేయడం ఇది ఒక నిదర్శనమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఎం పై దాడిని ఖండించిన ఎస్ఇఆర్పి ఉద్యోగులు

విశాలాంధ్ర-పుత్తూరు: అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలానికి చెందిన మహిళా ఏపీఎం రజని కుమారి పై జరిగిన దాడిని ఖండిస్తూ నారాయణ వనం మండలం వెలుగు (సెర్ప్) ఉద్యోగులు కార్యాలయ ఆవరణలో బుధవారం నల్ల రెబ్బిన్ ధరించి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు టి.ధనంజయ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు టి.ధనంజయ రెడ్డి, మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిం చాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఎస్ పి కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.ధనంజయ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.నాగేంద్ర రావు, నారాయణ వనం మండలం ఏపిఓ సుకన్య,జిల్లా నాయకులు బి.సుదర్శన్ రాజు, అరుణ్ కుమార్, రాజేశ్వరి, నిమ్మి, విఓఏలు బుజమ్మ, సెల్వి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నేలమడుగు చెక్క ఏర్పాటు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని చెరువు చెన్నూరు, తిప్పవరప్పాడు రెండు గ్రామాలకు చెందిన చెరువులోని నేల మడుగు వద్ద చెక్క చెడిపోయింది.దీనితో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి నూతన చెక్కను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఈ చెరువుకు సంబంధించి నేలమడుగు దగ్గర చెక్క బాగా దెబ్బతిని పాడైపోయింది. ఈ చెరువు కింద ఆయకట్టు పారుదల దాదాపుగా 1040 ఎకరాలు సాగుబడిలో ఉంది. ఈ చెక్క దెబ్బతినడంతో చెరువులో నీరు వృథాగా పోయేది.అక్కడ ఇసుక మూటలు అడ్డుగా వేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లగా సంబంధిత ఇరిగేషన్ అధికారులుకు చెప్పి వెంటనే కొత్త చెక్కను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే చెరువు కట్ట కూడా దెబ్బతిని ఉంది. రాబోయే వర్షాలకు ఇబ్బంది పడతామని తెలుపడం జరిగింది. కట్ట పని కూడా త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సహాయం అందించినందుకు ఎమ్మెల్యే కి రైతుల అందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడుదాం

శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి

విశాలాంధ్ర-పూతల పట్టు: గన్నవరం.భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి హిందూ దేవాలయాల యువ చైతన్య మహా పాదయాత్రలో భాగంగా బుధవారం పూతలపట్టు మండలంలోని బత్తల వారి పల్లె. పంటపల్లె. నడింపల్లి. పోలవరం తదితర గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు ప్రతి గ్రామంలో స్వామీజీ ఆలయాల్లోకి వెళ్లి పూజల నిర్వహించి. హిందూ నాగరికత. సనాతన ధర్మాన్ని గురించి ప్రజలకు తెలియజేశారు.పంటపల్లిలో స్వామీజీ భజన పాటలు పాడి అందర్నీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు గ్రామంలో ఉన్న దేవాలయంలో నిత్యము పూజా కార్యక్రమాలు చేయడం వల్ల భక్తి మార్గంలో నడవచ్చుని. మన దేవాలయాలను మన సంస్కృతిని మన సమాజాన్ని మనమే కాపాడు కావాలన్నారు. ప్రతి గ్రామంలో భజనలు. కోలాటాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం వల్ల హిందూ సాంప్రదాయం బలపడుతుందని. ప్రస్తుతం ఉన్న యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చాడు.

పులివెందులలో విజయం టీడీపీ దే..

ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండల పరిధిలోని బయ్యప్పగారి పల్లి, పలమనేరు సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్దంగా అన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయని అన్నారు.పులివెందులలో ప్రజలు దశాబ్దాల తరువాత స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకున్నారని, టీడీపీ గెలుపు ఖాయమని అన్నారు. కూటమి ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం,ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ అమలు చేశామన్నారు.ఈ నెల 15 నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా ఉచితంగా ప్రయనిమాచవచ్చని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను భయపెట్టారని వాటిని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం పలమనేరు సింగిల్ విండో చైర్మన్గా వెంకటరమణారెడ్డి,బయప్పగారిపల్లి సింగిల్ విండో చైర్మన్గా వెంకటముని రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సహకార రంగంలో రైతుల పక్షాన ఉండి వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజారెడ్డి, గణేష్ తో పాటు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ నాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు, రవాణా శాఖ సంయుక్తంగా తనిఖీలు

60 ఆటో రిక్షాలపై కేసులు రెండు లక్షల జరిమానా

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి నగరంలో బుధవారం పోలీసు, రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో 60 ఆటో రిక్షాలపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలు రైల్వే స్టేషన్, బస్టాండు, మంగళం రోడ్డులో చేపట్టారు. తనిఖీల్లో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన 60 ఆటో రిక్షాలపై కలిపి 2 లక్షల రూపాయల అపరాధ రుసుము విధించారు. అంతేకాకుండా, తప్పు ప్రవర్తన చేసిన డ్రైవర్లకు చట్టపరమైన చర్యలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ... తిరుపతికి విచ్చేసే భక్తులు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డ్రైవర్లు ప్రవర్తించాలి. వారి మాటతీరు, డ్రైవింగ్ నైపుణ్యం నగర ప్రతిష్టకు మేలు చేకూర్చేలా ఉండాలి" అని సూచించారు. డీఎస్పీ మాట్లాడుతూ... ఆటో రిక్షాలపై ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. జరిమానాలతో పాటు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించడం గమనార్హం. ఈ తనిఖీల్లో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికానాజ్, నిఘా విభాగ అధికారులు మోహన్‌కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ భాస్కర్ నాయక్, సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ చారి ఈ తనిఖీలను పర్యవేక్షించారు.

విశ్వనాథ్‌ను వరించిన రెస్కో వైస్ చైర్మన్ పదవి పలువురి హర్షం

విశాలాంధ్ర - రామకుప్పం : నామినేటెడ్ పదవుల భర్తీ లో భాగంగా మండల పరిధిలోని ఎస్ గోల్లపల్లి కి చెందిన తెలుగు యువత మండల అధ్యక్షులు జి విశ్వనాథ్ కు వరించడంతో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బుధవారం నూతనంగా రెస్కో వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తనకు ఈ పదవికి ఎన్నిక కావడానికి సహకరించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి తదితరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అదే విధంగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికీ కలుపుకుని వారి సహయ సహకారాలతో ముందుకు పోతానని అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ విశ్వనాథ్ కు దుశ్శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి అధిష్టానం ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, సీతాపతి, రామకృష్ణప్ప, మంజునాథ్, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు : సీఎం చంద్ర బాబుతోనే రాష్ట్ర భివృద్ధి అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని 13 వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి , సంక్షేమం టీడీపీ తోనే సాధ్యమన్నారు . టీడీపీ హయాంలో తప్ప , ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదు అన్నారు. అనంతరం ఉచిత గ్యాస్ , తల్లికి వందనం, పెన్షన్ పథకాల పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టాటా, అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్‌తో ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ ఫౌండేషన్ భాగస్వామ్యం

సంజీవని కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో కేన్సర్ గుర్తింపు, చికిత్సకు మద్దతు

విశాలాంధ్ర-తిరుపతి : 'సంజీవని-యునైటెడ్ ఎగైనెస్ట్ కేన్సర్' అనే తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా రెండు కేన్సర్ చికిత్స సంస్థలైన టాటా కేన్సర్ కేర్ ఫౌండేషన్ (టీసీసీఎఫ్), అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్ (ఏసీసీఎఫ్)లతో ఫెడరల్ బ్యాంక్ ఎంఓయూ కుదుర్చుకుంది. ఆయా ప్రాంతాల్లో బెనిఫిషియరీ సపోర్ట్ ఫండ్ (బీఎస్ఎఫ్)ను బలోపేతం చేసేందుకు ముందుకొచ్చింది. అస్సాం ప్రభుత్వంతో కలిసి టాటా ట్రస్టులు నెలకొల్పినదే ఏసీసీఎఫ్ కాగా, టీసీసీఎఫ్ అనేది టాటా ట్రస్టుల సొంత సంస్థ. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కేన్సర్ చికిత్స కార్యక్రమాలను వేగవంతం చేయడానికి దీన్ని నెలకొల్పారు. ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, టీసీసీఎఫ్‌ల మధ్య ఎంఓయూ మార్పిడి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో గల శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ (ఎస్‌వీఐసీసీఏఆర్)లో జరిగింది. అలాగే అస్సాంలోని అస్సామిన్ బార్‌పేట, కచర్, డిబ్రుగఢ్, కర్బీ ఆంగ్‌లాంగ్, కోక్రఝార్, దర్రాంగ్, తేజ్‌పూర్, జోర్హాట్, లఖింపూర్, కామరూప్(ఎం) జిల్లాల్లో కేన్స్ ఆస్పత్రుల కోసం ఏసీసీఎఫ్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. త్వరలోనే తీన్‌సుకియా, శివసాగర్, గోల్‌ఘాట్, నలాబ్రి, ధుబ్రి, నాగావ్, గోల్‌పారా ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటుచేసే యూనిట్లలో కూడా ఈ నిధులను ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా.. కేన్సర్ గుర్తింపు పరీక్షలు, చికిత్స సేవలు అవసరమై, ఈ కేంద్రాలకు వచ్చే బాధితులకు ఆర్థిక సాయం అందిస్తారు. మెరుగైన ఫలితాల కోసం త్వరగా కేన్సర్‌ను గుర్తించడం, వెంటనే చికిత్స ప్రారంభించడం, అలాగే చికిత్సను మధ్యలోనే ఆపేయకుండా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. ఈ సందర్భంగా ఫెడరల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఎఫ్‌ఓ వి.వెంకటరామన్ మాట్లాడుతూ, "జీవితాలను కాపాడితే జీవనభృతిని కాపాడినట్లే అవుతుందన్నది ఫెడరల్ బ్యాంక్ నమ్మకం. అందుకే ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా కేవలం బ్యాంకింగ్ మాత్రమే కాక ఇతర సేవలూ అందిస్తున్నాం. టాటా కేన్సర్ కేర్ ఫౌండేషన్, అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్‌లతో చేతులు కలపడం ద్వారా కేన్సర్ అంటే భయపడేవారిని బలోపేతం చేయడానికి సాయం చేయగలమని ఆశిస్తున్నాం. ముఖ్యంగా వారి ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించి, రోగులకు.. సమయోచిత చికిత్సకు మధ్య వారధిలా నిలుస్తాం" అని తెలిపారు. టీసీసీఎఫ్ సీఎఫ్‌ఓ కుమార్ నందుల మాట్లాడుతూ, "అర్థవంతమైన ఈ భాగస్వామ్యం ద్వారా కేన్సర్ చికిత్సకు సాయం చేసేందుకు ముందుకొచచిన ఫెడరల్ బ్యాంకుకు మేం ఎంతో కృతజ్ఞులుగా ఉంటాం. సమయానికి కేన్సర్ గుర్గింపు, చికిత్సలు చేయించుకునే విషయంలో ఆర్థిక కష్టాలు ఎంత పెద్ద అడ్డంకిగా మారుతాయో టీసీసీఎఫ్‌లో మేం స్వయంగా చాలాసార్లు చూశాం. ఎస్‌వీఐసీసీఏఆర్‌లో కేన్సర్ చికిత్సకు వచ్చేవారికి ఇవ్వగలిగే బెనిఫిషియరీ సపోర్ట్ ఫండ్ వల్ల.. ఇక వారు ఆర్థిక సమస్యల కారణంగా చికిత్సను ఆలస్యం చేయడం లేదా పూర్తిగా మానేయాల్సిన పరిస్థితులు ఉండబోవు. మేమంతా కలిసి కేవలం వైద్యపరమైన మద్దతు ఇవ్వడం మాత్రమే కాదు, కేన్సర్ రోగుల్లోను, వారి కుటుంబాల్లో కూడా దాంతో పోరాడగలిగే ధైర్యం, ఆశ కూడా పునరుద్ధరిస్తున్నాం" అని చెప్పారు. ఏసీసీఎఫ్ సీఓఓ డాక్టర్ (మేజర్ జనరల్) జై ప్రకాష్ ప్రసాద్ మాట్లాడుతూ, "ఫెడరల్ బ్యాంకుతో అనుబంధం అనేది అస్సాంలోని మారుమూల జిల్లాల్లో కేన్సర్ చికిత్స విషయంలో ఒక గణనీయమైన ముందడుగు అవుతుంది. మా రోగుల్లో చాలామంది గ్రామాల నుంచి చికిత్సా కేంద్రాలకు రావడానికి వందల కిలోమీటర్లు ప్రయాణించాలి. దీంతో ఈ ప్రయాణ ఖర్చులు, నివాస ఖర్చులే భరించలేక ఇబ్బంది పడతారు. ఈ ఫండ్ ద్వారా ఫెడరల్ బ్యాంక్ అందిస్తున్న మద్దతుతో ఈ అడ్డంకులను వాళ్లు అధిగమించగలరు. ఇక ఆర్థికపరంగా గానీ, భౌగోళికంగా గానీ ఉండే సమస్యలు రోగుల ప్రాణాలు కాపాడే కేన్సర్ చికిత్సకు అడ్డం కాబోవని చెప్పగలం. అస్సాం నాణ్యమైన కేన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉండేందుకు మేం కలిసి పనిచేస్తాం" అని ఆశాభావం వ్యక్తంచేశారు.

వేణుగోపాల్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం గడ్డురు పంచాయతీ కోట్రేపల్లికి చెందిన టిడిపి పంచాయతీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మృతి కి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన వేణు అన్న భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా వేనన్న సేవలు మరవ లేవని, ఒక మంచి నాయకుడిని తమ పార్టీ కోల్పోయిందని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిషోర్ గౌడ్ సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని మునినారాయణ జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులతో పాటు కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన కార్బన్ కర్మాగారం కార్మికులు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని లియో లింక్ కార్బన్ కర్మాగారంలో దాదాపు 1200 మంది పనిచేస్తున్న కార్మికులు రోడ్డెక్కారు. పనికి తగ్గ వేతనం ఇవ్వలేదని, జీతాలు సరిగా ఇవ్వడం లేదని, విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కర్మాగారం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొనడం తో రేణిగుంట అర్బన్ పోలీసులు రంగ ప్రవేశం చేసి కర్మాగారం యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించడంతో కార్మికులు నిరసన ఉపసంహరించుకొని విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐ జయచంద్ర పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి సేవలో రిటైర్డు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు:పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి, కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని సూపర్డెంట్ కోదండపాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఈనెల 27 వరకు గడువు పొడిగింపు

పోటి పరీక్షల సమాచార కేంద్రం డైరక్టర్ డా. యన్.విశ్వనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: 2026-27 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తుల సమర్పించడానికి చివరి తేదీ ఈనెల 27 వరకు పొడగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు. ప్రవేశ పరీక్ష విధానం, దరఖాస్తుల గురించి సమాచారం కొరకు విశ్వం పోటి పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చన్నారు. మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను, వరదరాజ నగర్‌లోని విశ్వం సైనిక్, నవోదయ పోటీ పరీక్షల సమాచార కేంద్రాన్ని సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటు :గాలి మురళినాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటని టీడీపీ సీనియరు నేత గాలి మురళినాయుడు అన్నారు. తాటిపర్తి చెంచురెడ్డి పార్థివ దేహానికి బుధవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా గాలి మురళినాయుడు మాట్లాడుతూ...తాటిపర్తి చెంచురెడ్డి కుల, మతాలకు అతీతంగా పేద ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ప్రజలకు సేవ చేసిన మహనీయుడన్నారు. అందరికీ ఆయన ఆరోగ్య సూత్రాలను తెలియపరచే వారన్నారు. అలాంటి వ్యక్తి దూరం కావడం బాధాకరమన్నారు. ఈయనతో పాటు డాక్టర్ నైనారు పొన్నారావు, కామేష్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకుసానుభూతిని మనోధైర్యంతో ముందుకు నడవాలని ఆకాంక్షించారు.

ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం బుధ వారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోటిలింగాల శశిధర్ ,ఉపాధ్యక్షులుగా అయితా మురళి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మురారి జె. స్వరూప్, సంయుక్త కార్యదర్శిగా గునుపూటి సుమంత్ కుమార్, ముచ్చేలి మునిరాజు, కార్యవర్గ సభ్యులుగా అయితా బాలాజీ కృష్ణ, చిదేళ్ళ మహేష్ బాబు, బచ్చు నరేష్ గంగిశెట్టి బాలాజీ, జూలుగంటి మెగాదీప్, ముచ్చేలి మునిరాజు, గౌరవాధ్యక్షులుగా జాలాది మోహన్, తబ్బుల సుబ్బ రామ గుప్త, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కోటిలింగాల నిరూప, ఉపాధ్యక్షురా లుగా తబ్బుల సబిత, అయితా అర్చన, మురారి ఎన్నుకున్నారు. ఈ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఏపీఎం రజని పై దాడిని ఖండించిన వెలుగు సిబ్బంది

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :గుర్రంకొండ మండలానికి చెందిన ఏపీఎం రజని పై జరిగిన దాడిని ఖండిస్తూ, తిరుపతి రూరల్ మండలం లోని వెలుగు సిబ్బంది మండల సమాఖ్య కార్యా లయ ఆవరణలో బుధవారం నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఏపీఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ఇలాంటి దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని ,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాసులు నాయుడు, సీసీలు రమేష్, ధనంజయ, చిత్ర, సుజాత, వాహిని, రవి, దీప పాల్గొన్నారు.

మయూరి శ్యామ్‌కు జాతీయ పురస్కారం

విశాలాంధ్ర- గూడూరు : నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ(ఎన్ డి.సి.ఏ) వారు గూడూరుకు చెందిన ప్రముఖ సామా జిక వేత్త శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుం దరరావు (మయూరి శ్యామ్ యాదవ్)కు జాతీయ అవార్డు-2025 ఇవ్వడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ అనేక సామాజిక సేవ కార్యక్రమంలో చేయడంతో అది గుర్తించిన ఎన్.డి.సి.ఏ ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ జాతీయ స్థాయిలో అవార్డు దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఇచ్చిన ఎన్. డి.సి.ఏ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బింగి నరేంద్ర గౌడ్ కి మయూరి శ్యామ్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగించండి - కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని అన్ని కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ (చెత్త, పేరుకుపోయిన మట్టి) తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఎల్.ఐ.సి. రోడ్డు, ఆఫీసర్ క్లబ్, రామకృష్ణా పురం, హమీద్ నగర్, మంచినీళ్ల కుంట తదితర ప్రాంతాల్లో ప్రజా పిర్యాదులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైయినేజీ కాలువలు లీక్ అవుతున్నాయని, వర్షపు నీరు ఆగుతున్నాయనే పిర్యాదులు వస్తు న్నాయన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో గల కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగిస్తే మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఉదయం ముందుగా చెత్తకు పులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపైన, కాలువల్లో చెత్త వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మధు, డి.ఈ. లు మధు, శిల్ప, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

ముక్కంటి సేవలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీశ్వరస్వామిని బుధవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఆయన సతీమణి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దర్శించుకున్నారు. వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంప తులు మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసు కున్నారు. అంతకు మునుపు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల శేషవస్త్రంతో సన్మానించి జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కుంట్రపాకం నిరంజన్ కుమార్ కర్మక్రియలు :హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణం కావమ్మ గుడి వీధికి చెందిన 15వ వార్డు మెంబర్ ప్రవీణ్ తమ్ముడు నిరంజన్ కుమార్ కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. నిరంజన్ కుమార్ చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటిం చారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని పార్టీ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ బ్లైండ్ అసోసియేషన్ ట్రస్ట్ సభ్యులకు

రూ.25 వేల చెక్ పంపిణీ చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి పట్టణం టీడీపీ కార్యాలయంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు వెంపటి మాధవ నాయుడు (ఏపీ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్) ట్రస్టుకి విరాళంగా రూ.25 వేలు ట్రస్టు సభ్యులకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర చేనేత డైరెక్టర్, పట్టణ క్లస్టర్ ఇంచార్జి, రాష్ట్ర అనుబంధ కమిటి సభ్యులు, డక్కిలి క్లస్టర్ ఇంచార్జి, రూరల్, బాలయపల్లి నాయకులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - చంద్రగిరి: హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రతిఒక్కరు సహకరించాలని యంబియు అధిష్ఠానం పిలుపునిచ్చింది. 14వ తేదిన (గురువారం) హర్ గర్ తిరంగ అనే నినాదాన్ని పురస్కరించుకుని మోహన్ బాబు విశ్వ విద్యాలయం ఛాన్సలర్ డా. మోహన్ బాబు, ఛాన్సలర్ విష్ణు వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయం నుంచి రంగంపేట వరకు భారీగా ర్యాలీని నిర్వహించనున్నట్లు అధిష్ఠానం ఓ ప్రకటనలో పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధికారులు, మోహన్‌బాబు విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యా ర్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినీ విద్యా ర్థులు, వ్యవస్థాపక సిబ్బంది పాల్గొంటుంటారని పేర్కొన్నారు.

ఎస్వీయూ స్టేడియాన్ని పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చేందుకు బుధవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ, తుడా, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఎస్వీయూ స్టేడియం ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో వర్షపునీటితో పోలీసు పెరేడ్ గ్రౌండ్ చిత్తడిగా మార డంతో ఎస్వీయూ స్టేడియంలో వేడుకలు నిర్వహించేందుకు అధి కారులతో కలిసి పరిశీలించారు. ప్రజల సందర్శనార్థం ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎక్కడ ఏర్పాటు చేయాలని అంశాలపైన అధికారులతో చర్చించారు. కమిషనర్ వెంట డీఆర్వో నరసింహులు, తుడా ఈ.ఈ. రవీంద్ర, ముని సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, ఉన్నారు.

మా పాఠశాల మా కాలనీలోనే ఉండాలి

విశాలాంధ్ర- శ్రీకాళ హస్తి: తాము చదువు కునే పాఠశాల తమ కాలనీలోనే ఉండాలని శ్రీకాళహస్తి మండలం యార్లపూడి పంచాయతీ రాజుగుంట ఎస్సీకాలనీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. బుధవారం వారు పాఠ శాల వద్ద నిరసన తెలిపారు. ఇక్కడి పాఠశాలలోని 3, 4, 5వ తరగతుల విద్యార్థులను మన్నవరం పాఠశాలలో విలీనం చేయవద్దన్నారు. తమ పిల్లలు ఇబ్బందులు పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలోని పాఠశాలను తరలించవద్దని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలన్నారు.

షార్‌లో ఘనంగా నేషనల్ స్పేస్ డే

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఇస్రో షారులో నేషనల్ స్పేస్ డే కార్యక్రమాన్ని ఎంఆర్‌కె ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ఎస్ డి ఎస్ సి షార్ ఎన్ఏఆర్ఎల్ గాదంకి, ఐపిఆర్ సి మహేంద్రగిరి కలసి 7 చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆగస్టు 4 నుండి ఆంధ్రలో, చిత్తూరు, శ్రీహరికోట, తమిళనాడులో సేలం, తిరుచి, మహేంద్రగిరి, పుదుచ్చేరిలో, ఒరిస్సాలో చివరగా ఐఎస్ఆర్ఓ తరపున ఆగస్టు 23వ తేదీ ఢిల్లీలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి. రామస్వామి ఫార్మర్ కార్యదర్శి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డైరెక్టర్ పద్మ కుమార్ ఈ.ఎస్, షార్ కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, విద్యార్థినీ విద్యార్థులు, షారు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంఘాల లెక్కలు పారదర్శకంగా ఉండాలి

చిత్తూరు డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి

విశాలాంధ్ర-చిత్తూరు: స్వయం సహాయక సంఘాల ఆర్థిక వ్యవహారాలు పారదర్శకంగా ఉండాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. బుధవారం చిత్తూరు లోని డిఆర్డిఏ సమావేశంలో జిల్లా స్థాయి డిఆర్డిఏ సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక కార్యక్రమాలు అన్ని ఇకపై సాంకేతపరంగా కొనసాగాలని ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లోని సంఘ సభ్యులను ఈ దిశగా చైతన్య పరచాలన్నారు. ఈ సాంకేతికను అందిపుచ్చుకుంటే సంఘ సభ్యులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని, అలాగే సంఘాల సంబంధించి ఆర్థిక కార్యక్రమాలన్నీ పారదర్శకంగా కొనసాగుతాయన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా యాదమరి, తవణంపల్లి మండలాల్లో ఎంపీ చేసిన వివోలో తొలివిడతగా ఈ నారి యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా సంబంధిత సంఘ సభ్యులు సంబంధించి అన్ని ఆర్థిక వ్యవహారాలని యాప్‌లో పొందుపరచడం జరుగుతుందని తద్వారా సభ్యులకు తమ సంఘంలోని ఆర్థిక కార్యక్రమాల సంబంధించి సమగ్ర వివరాలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు సునీత, రవికుమార్, ఏపీఎంల మధు సుబ్బారెడ్డి, సీసీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పద్మా నగర్‌లో ఇండ్లు కూల్చివేత దుర్మార్గపు చర్య

ఇండ్ల కూల్చివేతను పరిశీలించిన సిపిఐ జిల్లా నాయకత్వం

విశాలాంధ్ర-తిరుపతి: రేణిగుంట మండలం జి పాలెం పంచాయతీ పద్మా నగర్‌లో 77 మంది పేదలు ఇళ్ల స్థలాలు నిర్మించుకొని గత ఐదారు సంవత్సరాలుగా కాపురాలు ఉంటున్నటువంటి ఇళ్లలు స్థానిక తెలుగుదేశం నాయకుల ఒత్తిడి మేరకు ఎమ్మార్వో ఆర్ఐ మండల రెవెన్యూ అధికారులు దుర్మార్గంగా కూల్చివేయడం సరైనది కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి అన్నారు. గత గురువారం పద్మా నగర్‌లో నివాసముంటున్న 77 కుటుంబాలను దౌర్జన్యంగా కూల్చివేయడం జరిగింది ఆ పేదలు కూల్చివేసిన ఇళ్లను పార్టీ నాయకత్వంతో కలిసి ఈరోజు ఉదయం పరిశీలన చేయడం జరిగింది ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అభిప్రాయాలకు భిన్నంగా స్థానిక నాయకుల స్వప్రయోజనం కోసం స్థానిక మండల అధికారులు ఈ రకంగా వ్యవహరించడం సరైన కాదని ఇందులో కొంతమందికి పట్టాలు ఉన్నాయని పంచాయతీ వారు వీధి కొళాయిలు బిగించారని విద్యుత్ డిపార్ట్మెంట్ మీటర్ సర్వీసులు ఇచ్చిందని వాటిని వేటిని కూడా అధికారులు పరిగణలోకి తీసుకోకుండా కనీస సమాచారం కూడా ఇవ్వకుండా తొలగించడం చాలా దుర్మార్గం అని ఇలాంటి చర్యలు సరైనవి కావని ఆయన అన్నారుఅలాగేఇదే రేణిగుంట మండలంలో ఎకరాలు ఎకరాలు కోట్ల రూపాయల విలువ చేసేటటువంటి భూములను రాజకీయ నాయకులు ఆక్రమించుకుంటున్న భూ ఖబ్జాలు జరుగుతున్న వాటి జోలికి వెళ్లకుండా.. వాటిపై వెళ్లే ధైర్యం లేకుండా పేదలు నివాసం ఉన్న ఇళ్లపై ఇలా దౌర్జన్యానికి దిగటం సరైనది కాదని దీనిపై ఆర్డీఓ మరియు కలెక్టర్ స్పందించి పేదలకు న్యాయం చేయాలని వారి ఇల్లు కూల్చివేతకు వెంటనే వారి స్థలాలకు పట్టాలను ఇచ్చి ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని.. ఈ కాలనీలో సుమారు నాలుగువేల కుటుంబాలు పేదలు జీవనం సాగిస్తున్న ఇక్కడ సరైన సదుపాయాలు లేవని సరైన రోడ్ల సౌకర్యం లేదని కనీసం స్మశానం కూడా లేకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. తక్షణం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మరియు మండల పార్టీ కార్యదర్శి వైఎస్ మణి మరియు నాయకులు మహేంద్ర కార్తీక్ సెల్వ భాను అమ్ములు తరుణ్ శివగామి అమ్ములు మణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీదండాయుధపాణికి శాస్త్రోక్తంగా తిరుమంజనం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని బుధవారి శ్రీబాలజ్ఞాన దండాయుధపాణికి శాస్త్రోక్తంగా తిరుమంజనం నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం తణపల్లి వద్దనున్న పద్మగిరి కొండపై వెలసిన శ్రీబాల జ్ఞాన దండాయుధపాణి ఆలయంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఆడికృత్తిక మహోత్సవాలకు ముందు రోజున తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు షణ్ముఖ శర్మ గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులతో కలసి తిరుమంజనం శాస్త్రోక్తంగా తమిళ సంప్రదాయాలను అనుసరించి నిర్వహించారు. ముందుగా పట్టివేరు, పుట్టమట్టి, పరిమళభరిత సుగంధ ద్రవ్యాలు, పత్రాలు, పుష్పాలతో తయారు చేసిన చూర్ణంను తీసుకుని గర్భాలయంతో పాటు ఆలయంలోని పరివార దేవతలకు, ధ్వజస్తంభంకు పట్టించి ఆ తరువాత మంచి నీటితో శుభ్రం చేశారు. స్వామి వారికి నిత్య పూజలకు ఉపయోగించే పూజా సామాగ్రితో పాటు ఉత్సవ మూర్తులను సైతం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు విజయసింహారెడ్డి, బాలచంద్రారెడ్డి, హేమంత్ కుమార్‌రెడ్డి లతో పాటు గ్రామపెద్దలు, ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

పరిశోధనలకు ప్రతిష్టాత్మక వేదిక అపోలో యూనివర్శిటీ

ఆర్ట్ ఆఫ్ రీసెర్చ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన విసి డా. హెచ్. వినోద్‌భట్

విశాలాంధ్ర-చిత్తూరు: ది అపోలో యూనివర్సిటీ సైకాలజీ విభాగం, ఏఐఎంఎస్ఆర్ ఎథిక్స్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'డిజైనింగ్ ఎ రీసెర్చ్ ప్రోటోకాల్ అండ్ సబ్మిటింగ్ ఫర్ ఎథికల్ అప్రూవల్' అనే రెండు రోజుల వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభమైంది. క్యాంపస్‌లోని అడ్మిన్ బ్లాక్‌లో జరుగుతున్న ఈ వర్క్‌షాప్‌లో పరిశోధన ప్రణాళికల తయారీ, ఎథికల్ అనుమతులు, నైతిక విలువలు వంటి అంశాలపై నిపుణులు విశ్లేషణాత్మకంగా చర్చించనున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ... యూనివర్శిటీలకు పరిశోధనలు కీలక అంశమని, అపోలో యూనివర్శిటీ పరిశోధనలకు గట్టి మద్దతు ఇస్తూ, అనేక వర్క్‌షాప్‌లు, సెమినార్ల ద్వారా విద్యార్థులకు దిశనిర్దేశం చేస్తోందని చెప్పారు. తమ పరిశోధన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్‌లు సాధించారని, పరిశోధనలో ఎథికల్ విలువలకు ఉన్నత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఏఐఎంఎస్ఆర్ ఎథిక్స్ కమిటీకి ప్రభుత్వ గుర్తింపు ఉందని. ప్రతి పరిశోధనను ఎథిక్స్ కమిటీ, సైంటిఫిక్ కమిటీ సమగ్రంగా పరిశీలిస్తాయని, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులకు పరిశోధనల్లో మార్గనిర్దేశకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, రిసోర్స్ పర్సన్లు ఫార్మకాలజీ విభాగం హెడ్, ప్రొఫెసర్ డా. సచిదానంద అడిగ, ఫిజియాలజీ విభాగం ప్రొఫెసర్ డా. విజేత.పి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. దేవిక పి.జె, సైకియాట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. టి.జయప్రియ, సీనియర్ ప్రొఫెసర్ భాస్కర్‌నాయుడు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టర్‌కు స్కోచ్ అవార్డు - 2025

కలెక్టర్‌కు పలువురు అభినందనలు



విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా అభివృద్ధి రంగంలో మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపు దక్కింది. తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ నేతృత్వంలో అమలవుతున్న "స్వర్ణ నరవారిపల్లి" ప్రాజెక్టకి స్కోచ్ అవార్డు 2025 లభించింది. స్కోచ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దలాల్ నుంచి కలెక్టర్‌కు పంపిన అభినందనల లేఖలో, భారతదేశ నిజాయితీ స్వతంత్ర గౌరవం కోసం నిర్వహించిన అన్ని మూల్యాంకన దశలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. అవార్డు ప్రదాన కార్యక్రమం సెప్టెంబర్ 20, 2025న న్యూ ఢిల్లీలో జరగనున్న స్కోచ్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తన బృందంతో కలిసి వ్యక్తిగతంగా అవార్డు స్వీకరించనున్నారు. ఈ విజయానికి కారణం మా బృందం కృషి, గ్రామస్థుల సహకారం, అని కలెక్టర్ తెలిపారు. స్కోచ్ అవార్డు దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవాలలో ఒకటిగా పరిగణించబడుతుందని పలువురు విశ్లేషకులు తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు జిల్లా నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ ప్రముఖులు, అధికారులు, విలేకరులు పలువురులు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర **విలేకరులు కావలెను**

విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, విరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.

వివరాలకు: 9490952134